ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల సత్తా


బైజ సబా (990)


సాయివాణి (990)


తేజస్వీని (460)


అక్షయ రాథోడ్ (987)


నిఖిత (465)


సోనీ


జరాబేగం


వైష్ణవి

నారాయణఖేడ్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో కళాశాల విద్యార్థిని బైజ సబా 1,000 మార్కులకు 990, పి. సాయివాణి 990 మార్కులు పొంది రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఎంపీసీ విభాగంలో అక్షయ రాథోడ్ 987, రుథా 983, వి.స్నేహ 979, దీపిక 977, వైష్ణవి 957, సుమయనాజ్ 956 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో తేజస్వీని 470 మార్కులకు, 460 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారు. సీఈసీ విభాగంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో సంగీత 500 మార్కులకు గాను 425 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, కళాశాల అధ్యాపకులు వారిని అభినందించారు.

ఇంటర్‌లో 37 శాతం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 44 శాతం ఉత్తీర్ణత సాధించగా, న్యాల్‌కల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపాల్‌లు వెల్లడించారు. హద్నూర్ కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని సోనీ1000కి, 934, జరాబేగం బైపీసీ 1000కి, 932 మార్కులు సాధించగా వైష్ణవి ఎంపీసీ1000కి, 929 మార్కులు సాధించించి మండల టాపర్‌లుగా నిలిచారు.

ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని గీత భూపాల్‌రెడ్డి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం 55 శాతం ఉత్తీర్ణత, ఇంటర్ రెండవ సంవత్సరం 65 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మున్సిపల్ విద్యార్థుల హవా

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మంగళవారం తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని కే వైష్ణవి 465/470, విగ్నేష్ 461/470, ఏ రాధిక 455/470, బైపీసీలో ఆయేషా మహమ్మదీ 437/440 సీసీలో కాజల్ కుమారి 481/500, ఎంఈసీలో అజిత్ కుమార్ 396/500, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో సమీర్ ప్రసాద్ 978/1000 ప్రియా సింగ్ 977/1000 ఎండీ రుక్సర్ 976/1000 బైపీసీ విభాగంలో సీహెచ్ భవిత 976/1000 సీసీ విభాగంలో సభాబేగం 944/1000 ఏఈసీ విభాగంలో కే ప్రసన్న 957/1000 ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

తగ్గిన ఉత్తీర్ణత శాతం

హత్నూర(సంగారెడ్డి): ఇంటర్మీడియట్ ఫలితాలు హత్నూర మండలంలో నిరాశపరిచాయి. హత్నూర మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం 63 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 95 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 27 మంది ఉత్తీర్ణత సాధించి 28% ఫలితాలు వచ్చాయి. హత్నూర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 89 మంది పరీక్షలు రాయిగా 13 మంది విద్యార్థులు పాసై 14% శాతం ఉత్తీర్ణత పొందారు. రెండో సంవత్సరం 73 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 20 మంది పాసా 27% శాతం ఉత్తీర్ణత సాధించారు. హత్నూర గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం 57 మంది పరీక్షలు రాయిగా 25 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరంలో 44 మంది పరీక్షలు రాయిగా 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.హత్నూర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ 69 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 58 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 61 మందికి 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 49 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 58 మంది పరీక్షలు రాయిగా 48 మంది ఉత్తీర్ణత సాధించి మొత్తం కళాశాలలో 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మధుసూదన్ తెలిపారు.

పేరుకే మోడల్.. ఫలితాల్లో జీరో..

వట్‌పల్లి(అందోల్): మండలంలోని పోతులబోగుడా మోడల్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు అందరిని ఆశ్చర్యపరిచాయి. పేరులో ఉన్న మోడల్‌ను ఫలితాల్లో చూపించలేకపోయారు. బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరంలో 32 మంది విద్యార్థులకు 32 మంది విద్యార్థులు ఫెయిల్ కావడంతో జీరో ఫలితాలు రాగా ద్వితీయ సంవత్సరంలో 52 మంది విద్యార్థులకు 6 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 46 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 12 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డీనా తెలిపారు. మోడల్ కళాశాల ఫలితాలు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మొదటి సంవత్సరంలో జీరో ఉత్తీర్ణత సాధించడమేంటని మండల ప్రజలు ఆశ్చర్యం వ్యకం చేస్తున్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కృపానిధి

ఇంటర్‌లో రాయల్ కళాశాల సత్తా

సంగారెడ్డి: ఇంటర్ ఫలితాల్లో రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సీఈసీలో 470 మార్కులకు 461 మార్కులను నలుగురు విద్యార్థులు సాధించారు. ఎంపీసీలో 470కి 467 మార్కులను మరో నలుగురు విద్యార్థులు సాధించారు. బైపీసీలో 440కి 436 మార్కులు నలుగురు విద్యార్థులు సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధి విద్యార్థులు ఇంటికి వెళ్లి అభినందించారు.

రాష్ట్రస్థాయి ర్యాంకు


గాయత్రి

జహీరాబాద్: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించగలిగానని గాయత్రి తెలిపింది.ఎంపీసీలో 470 మార్కులకు, 468 మార్కులను సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. మండలంలోని హోతి(కె)బాలికల గురుకుల కళాశాలలో చదువుకుంటున్నట్లు తెలిపింది.

బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ


వైష్ణవి


అజిత్ కుమార్

పటాన్‌చెరు: పటాన్‌చెరు మండలం ముత్తంగి మహాత్మాజ్యోతి పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ గురుకుల జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో ప్రసన్న 994, సింధుప్రియ, వైష్ణవి 988, గౌరి 985, అక్షయ,మైత్రి 983, నందిని 991,అలవేణి 990, పూజ 987, బైపీసీలో శరణ్య 992, అభినయశ్రీ 987, చందన 987, మధులత 986, అనుపమ 985, మానస 985, సంధ్య 980 మార్కుల సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో 470 మార్కులకు రితిక, ప్రత్యూష 466, శైలజ, నందిని 463, గీర్వాణి 462, హేమలత 460, మనోహరిక 465, పూజ 466 కీర్తి 461 మార్కులు సాధించారు.

పోషకాహారంతో ఆరోగ్యం

డీడబ్ల్యూఓ లలిత కుమారి


కార్యక్రమంలో మాట్లాడుతున్న లలిత కుమారి

జహీరాబాద్ టౌన్: చిన్నారులలో పోషకాహార లోపాన్ని అధిగమిచేందుకు పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీడబ్ల్యూఓ లలితకుమారి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రాజెక్టు లెవల్ పోషణ్ పఖ్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ రోజు తీసుకునే ఆహారం స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాలు తీసుకోవాలని చెప్పారు. ఫలితంగా ప్రోటిన్లు, మిటమిన్లు, ఖనిజ లవణాలు లభిస్తాయన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసాన, అక్షరాభ్యాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ అంజమ్మ, సూపర్‌వైజర్లు అనితకుమారి, విజయలక్ష్మి, నిరజాగ్రిస్, రాధమ్మ, సద్గుణ, బ్లాక్ కోఆర్డినేటర్ పవన్‌కుమార్, ప్రదీప్‌కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు హేమలత, సాయిప్రియలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

సంగారెడ్డి: చౌటకూరు మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ అనుదీప్‌ను బీజేపీ నాయకులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, వెంకటరెడ్డి, భూపాల్, మహిపాల్ రెడ్డి, రామకృష్ణ, అభి, కష్టా మాణిక్యం, రాములు పాల్గొన్నారు.


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

క్లుప్తంగా

ఆలయ మాజీ చైర్మన్‌పై కేసు

నారాయణఖేడ్: ఖేడ్ కాశీ విశ్వనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ హన్మాండ్లుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి పేర్కొన్నారు. హన్మాండ్లు మరికొందరి కలిసి దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోని ఆలయ ఆవరణలో అనుమతి లేకుండా ప్రవేశించి గొయ్యి తవ్వారని తెలిపారు. ఆలయ ఈఓ శివరుద్రప్ప సూచనతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆయన కార్యాలయంలో రూ.6,22,500 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రప్ప, హుగ్గెలి రాములు పాల్గొన్నారు.

మహిళా రక్షణపై అవగాహన


కార్యక్రమంలో అధికారులు, విద్యార్థినులు

నారాయణఖేడ్: నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ తులసి రామ, మహిళా కానిస్టేబుల్ చాంగుబాయిలు సూచించారు. ఖేడ్ మండలం అంత్వార్ శివారులోని బోధి పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో మంగళవారం పోలీసుశాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి జాగ్రత్తగా మెలగాలని తెలిపారు. 1098, 100 నంబర్లకు ఫోన్ చేసిన తక్షణ సహాయం పొందేందుకు వీలుందన్నారు.


ఆహ్లాదాన్నిచ్చేలా పార్కులను తీర్చిదిద్దాలి

జీహెచ్ఎంసీ విద్యుత్ శాఖ డీఈ లక్ష్మీప్రియ


వివరాలు తెలుసుకుంటున్న డీఈ లక్ష్మీ

పటాన్‌చెరు టౌన్: ప్రజలకు ఆహ్లాదం అందించేలా పార్కులను తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసీ విద్యుత్ శాఖ డీఈ లక్ష్మీప్రియ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పలు పార్కులను కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్‌పార్క్, ఫ్రీడమ్ పార్కుల వద్ద విద్యుత్ దీపాలు వెలగడం లేదని, వాటర్ ఫౌంటేన్ పని చేయడం లేదని, నేమ్ బోర్డ్ పైన అక్షరాలు పోయి, లైట్లు వెలగడం లేదన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన పార్కుల నిర్వహణ లోపం వల్ల నిరుపయోగంగా ఉన్నాయని వాపోయారు. తక్షణమే పెండింగ్ పనులు పూర్తి చేసి, పార్కులను సరైన నిర్వహణలో ఉంచాలని కోరారు.

పాఠశాల స్థలం పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపల్‌లోని కేసీఆర్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాల నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మౌనిక పరిశీలించారు. తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఆసంస్థ ప్రతినిధి నిర్మల్ అధికారులతో కలసి స్థలాన్ని పరిశీలించారు.

కొనసాగిన సప్తాహ

నారాయణఖేడ్: మున్సిపాలిటీ పరిధిలోని భూమయ్య కాలనీలోని శివపంచాయతన అభయాంజనేయస్వామి ఆలయంలో అఖండ హరినామ సప్తాహ రెండవ రోజు మంగళవారం కొనసాగింది. కర్ణాటకలోని బీదర్ జిల్లా భాల్కీకి చెందిన అనసుజరెడ్డి, మనూరు మండలం కమలాపూర్‌కు చెందిన వామన్‌రావు మహరాజ్ కాలకీర్తన నిర్వహించారు. భక్తులు నర్సారెడ్డి, కాశీనాథ్ పటేల్ సౌజన్యంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు.

హోతి(కె) గురుకుల విద్యార్థుల ప్రతిభ

జహీరాబాద్: మండలంలోని హోతి(కె) గ్రామంలోని ప్రభుత్వ బాలికల గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థినీలు ఇంటర్మీడియట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో ఎ.గాయత్రి, ఐశ్వర్యలు 470 మార్కులకు గాను 460 మార్కులను సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును దక్కించుకున్నారు. నిఖిత, అరవింద, కె.స్నేహలు 467 మార్కులతో రెండో ర్యాంకు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వేయి మార్కులకు గాను అర్చన, హరిప్రియ, దేవిశ్రీలు 986 మార్కులు సంపాదించారు. బైపీసీలో నిత్య స్వరూపిణి, ఎస్.శివానిలు వేయి మార్కులకు గాను 986 మార్కులను సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి కళాశాలలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.


గాయత్రి


ఐశ్వర్య


బి.నిఖిత


ఎం.అరవింద

పిల్లలను అంగన్‌వాడీలో చేర్చండి

కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్

పటాన్‌చెరు టౌన్: ఐదు సంవత్సరాలలోపు పిల్లలను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కోరారు. డివిజన్ పరిధిలోని బండ్లగూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. అంగన్‌వాడీలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసి ఒకటో తరగతికి అర్హత పొందిన పిల్లలకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బండ్లగూడ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భరత్, కృష్ణ, సత్యనారాయణ, అజ్మత్, రాజు, టీచర్లు హేమలత, సురేఖ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ప్రత్యేక దుస్తులలో చిన్నారులు

రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని మూడు తండాలకు వెళ్లే రోడ్డు దెబ్బతిని అధ్వానంగా మారిందని.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్‌పవార్ కోరారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ డీఈఈని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చున్నంబట్టి నుంచి మరో రెండు తండాలకు వెళ్లే 2.2 కిలో మీటర్ రోడ్డు పనులు సగం చేసి వదిలేశారన్నారు. దీంతో రాత్రిపూట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఇప్పటివరకు ఇద్దరు చనిపోయారని విచారం వ్యక్తం చేశారు. మిగిలిన పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. స్పందించిన డీఈఈ త్వరలో పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.


డీఈఈకి వినతిపత్రం ఇస్తున్న వినయ్‌పవార్

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని హద్నూర్ గ్రామ సమీపంలోని ఈస్టర్ గుట్ట వద్ద మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. గార్డైన్ దోర మెమోరియల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 400 మందికి వైద్యులు కిషోర్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో సామెల్, దేవదానం, స్వామిదాస్, నర్సింలు, ప్రణీత, శ్రీకాంత్, రోహిత్ పాల్గొన్నారు.

వేప కషాయంపై అవగాహన

జహీరాబాద్ టౌన్: వేప కషాయంతో చీడపీడలు, తెగుళ్లను నివారించవచ్చని కొండా లక్ష్మణ్ ఉద్యానశాఖ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. మండలంలోని రంజోల్ గ్రామంలో ఈ మేరకు రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. వేప కషాయంతో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలకు ఆశించే తెగుళ్లను నివారించవచ్చన్నారు. కూరగాయలపై ఏ విధంగా పిచికారీ చేయాలి. తదితర విషయాలను వారు రైతులకు ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రదీప్ కుమార్, రైతులు పాల్గొన్నారు.


వేప కషాయం పిచికారీ చేస్తున్న విద్యార్థులు

ఘనంగా ధరిత్రి దినోత్సవం

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఈకోక్లబ్ ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ధరిత్రి దినోత్సవం ప్రతి ఏటా ఏప్రిల్ 22న ప్రపంచవ్యాప్తంగా జరుపుకొంటున్నారని ప్రిన్సిపాల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు మొగిలి మాల, ఈకోక్లబ్ కమిటీ సభ్యులు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



మోకాళ్లపై ప్రొఫెసర్ల నిరసన


నిరసన చేస్తున్న ఉద్యోగులు

సంగారెడ్డి: సుల్తాన్పూర్ జేఎన్టీయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మంగళవారం మోకాళ్లపై నిరసన దీక్ష చేపట్టారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో శాంతియుతంగా జరుగుతున్న నిరసనను పోలీసులు బలవంతంగా అడ్డుకొని అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్ట్ చేశారు. అరెస్ట్‌కు నిరసనగా, కాంట్రాక్ట్ వ్యవస్థలో పనిచేస్తున్న అధ్యాపకులు నల్లబ్యాడ్జీల ధరించి నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

హెల్త్ సెంటర్ ప్రారంభం


కంటైనర్ క్లినిక్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

కంగ్టి(నారాయణఖేడ్): సహారా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో కంటైనర్ క్లినిక్‌లో మారుమూల ప్రాంతం గిరిజనులకు వైద్యసేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. మంగళవారం కంగ్టిలో ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ సహారా రూరల్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. గిరిజనులు నివసించే దూరప్రాంతం కంగ్టిలో హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడంతో సేవలు విస్తృతమవుతాయన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిని వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూ నాయక్ కథనం ప్రకారం.. సోమవారం నిర్వహించిన తనిఖీలో 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా ఏడుగురికి రూ.1500 చొప్పున జరిమానా. నలుగురికి రూ.2000 చొప్పున జరిమానా, మరో ముగ్గురికి రూ.1000 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

పదవీకాలంలో చేసిన సేవలే గుర్తింపు


జ్ఞాపిక అందజేస్తున్న ఉపాధ్యాయులు


రాయికోడ్: సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ

కంగ్టి(నారాయణఖేడ్): ఉద్యోగులు చేసిన సేవలే చిరస్థాయిగా ఉంటాయని కంగ్టి మండల విద్యాధికారి మహ్మద్ రఫీయోద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం కంగ్టిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రామిరెడ్డి పదవీ విరమణ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ సుభాష్ మాట్లాడారు. పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రామిరెడ్డి, సతీమణి రేణుకను శాలువా, పూలదండలతో సన్మానం చేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు కిఫాయత్‌అలీ, సంగ్‌శెట్టి, విఠల్‌రెడ్డి, కిషన్ మండలంలోని అన్నీ కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని జ్ఞాపిక అందజేశారు.

రాయికోడ్(అందోల్): ప్రభుత్వ ఉద్యోగులు చేసిన సేవలే ప్రజల్లో గుర్తింపునిస్తాయని డీఈఓ వెంకటేశ్వర్లు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధప్ప పాటిల్, మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ అన్నారు. రాయికోడ్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, ఇన్‌చార్జి ఎంఈఓగా విధులు నిర్వహించిన వి.అంజయ్య పదవి విరమణ సన్మాన సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 36 ఏళ్ల పాటు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి ఉత్తమ సేవలు అందించారని అభినందించారు.ఉధ్యాయులు, వివిధ గ్రామాల నాయకులు, అంజయ్య దంపతులను శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బస్వరాజ్ పాటిల్, సుభాష్‌పాటిల్, అనిల్‌కుమార్, మక్సూద్, నవీన్, లక్ష్మణ్, శాంత్‌కుమార్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలి


సంగారెడ్డి టౌన్: గ్రామీణ ప్రాంత మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలని జిల్లా డీఆర్డీఓ అధికారులు అన్నారు. మంగళవారం పట్టణంలోని డీఆర్డీఓ కార్యాలయంలో స్వయం సహకార సంఘాల సభ్యులకు ఎంఎస్ఎంఈ ప్రోగ్రాంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపడుతున్న కార్యక్రమానికి మహిళల ఆధ్వర్యంలో బిజినెస్ సహకారం ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన మహిళలను పారిశ్రామివేత్తలుగా తయారు చేసి ఆదాయం పెంచే అవకాశం లభిస్తుందన్నారు. బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ప్రొడక్ట్ డెవలప్మెంట్, బ్రాండింగ్, మొదలైన మెలకువలు నేర్పిస్తారు. ఆర్డీఓ జ్యోతి, అదనపు డీఆర్డీఓ జంగారెడ్డి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారులు

వృథాగా పోతున్న తాగునీరు

పట్టించుకోని అధికారులు

ఝరాసంగం(జహీరాబాద్): ఓ వైపు గొంతు తడుపుకునేందుకు నానా తంటాలు పడుతుంటే అధికారుల నిర్లక్ష్యంతో తాగునీరు వృథాగా పోతుంది. మండల కేంద్రం ఝరాసంగం కేతకీ ఆలయ కమాన్ ఎదుట ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులోని నీరు గంటల తరబడి వృథాగా పోతున్న పట్టించునే నాథుడే కరువయ్యాడు. ట్యాంకులో నీటిని నింపి గ్రామాల్లోకి సరఫరా చేస్తారు. ట్యాంకు నిండిన ప్రతిసారి ఎవరైనా సమాచారం ఇస్తే కాని స్పందించటం లేదని స్థానికులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


ట్యాంకు నుంచి వృథాగా పోతున్న నీరు